

● బజార్‌హత్నూర్ మండలంలో మూతబడి కనిపిస్తున్న దేగామ ఎత్తిపోతల పథకం



● నిరుపయోగంగా మారిన తాంసి(కె) ఎత్తిపోతల పథకం

● పెన్‌గంగాలో వృథాగా దిగువకు వెళ్తున్న వరదనీరు

చిన్ననీటి పథకాలు.. నిరుపయోగం!

- జిల్లాలో వృథాగా మారిన ఎత్తిపోతల పథకాలు
- అందుబాటులో నీటి వనరులున్నా.. నిరుపయోగమే
- అవగాహన లేక.. పథకాల నిర్వహణ లోపమే పెద్దసమస్య
- ప్రభుత్వం దృష్టి సారిస్తే వేల ఎకరాలు సస్యశ్యామలం
- అందుబాటులో 2లక్షల 50వేల హెక్టార్ల సాగు భూమి
- ..2లక్షల హెక్టార్లకు పైగానే వివిధ రకాల పంటల సాగు
- జిల్లావ్యాప్తంగా మొత్తం 12 చిన్ననీటి ఎత్తిపోతల పథకాలు

ఆదిలాబాద్, జూలై 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలో సాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. విస్తారం గా సారవంతమైన నల్లరేగడి భూములు అందుబాటులో ఉన్నా.. వర్షాధారంగానే పంటలను సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై నిండు నిర్లక్ష్యమే కనిపించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచి పోయినా.. జిల్లాలోని చిన్ననీటి పథకాల పరిస్థితి మారడం లేదు. జిల్లా వ్యాప్తంగా 2లక్షల 50వేల హెక్టార్ల సాగు భూమి అందుబాటులో ఉంది. ఇందులో యేటా 2లక్షల హెక్టార్లకు పైగా వివిధ రకాల పంటలు సాగవుతాయి. ఇందులో కేవలం 50వేల హెక్టార్లకు మాత్రమే సాగునీటి వసతి ఉంది. జైనథ్ మండలం కోర్టా-చనకా వద్ద నిర్మిస్తున్న బ్యారేజీ పనులు పూర్తయితే.. మరో 50వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. మిగి తా హెక్టార్లలో వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేయాల్సి వస్తుంది. సాగుకు యోగ్యమైన మొత్తం భూమిలో 20నుంచి 25 శాతం మేరకు రెండు పంటలు సాగవుతుండగా.. 75 శాతం మేర సాగు భూమిలో వర్షాధార పంటలనే సాగు చేస్తున్నారు. ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతను గతంలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అప్పగించారు. ఆ తర్వాత గత రెండేళ్ల క్రితమే ఇరిగేషన్ శాఖ ఆధీనంలోకి తీసుకొచ్చారు. అయినా ఎత్తిపోతల పథకాల పరిస్థితి ఏమాత్రం మారినట్లు కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వాలు ఎత్తి పోతల పథకాలను ఏర్పాటు చేశాయి. కానీ ఎక్కడా నీటిని ఎత్తిపోసి ఎకరం ఆయకట్టుకు సాగునీటిని అందించిన దాఖలాలు లేవు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎత్తిపోతల పథకాలను నిర్మించినా.. నిరుపయోగంగానే మారి కనిపిస్తున్నాయి. ప్రభుత్వాలు, పాలకులు మారినా.. ఎత్తిపోతల పథకాలపై అసలు పట్టింపే లేకుండా పోయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఏళ్ల తరబడి చిన్నచూపే..

అందుబాటులో సాగునీరున్నా.. చిన్ననీటి పథకాలపై చిన్నచూపే కనిపిస్తోంది. దీంతో ఎత్తిపోతల పథకాలు అక్కరకు రాకుండానే పోతున్నాయి. జిల్లా సరిహద్దుల్లో ప్రవహిస్తున్న పెన్‌గంగా నది, కడెం నదులలో పుష్కలంగా మూడు కాలాల పాటు నీటి లభ్యత ఉన్నా.. ఎత్తిపోసే పరిస్థితి లేక.. ఏటా వేల క్యూసెక్కుల సాగునీరు వృథాగా గోదావరి పాలవుతోంది. జిల్లాలో మొత్తం 12 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. ఇందులో ఎక్కడా సాగునీటిని ఎత్తిపోసిన పరిస్థితి కనిపించకపోవడం గమనార్హం. అయితే తాంసి మండలంలోని అర్లి(టి), తలమడుగు మండలంలోని కప్పర్‌దేవి, నేరడిగొండ మండలంలోని వెంకటాపూర్, బుద్ధికొండ, జైనథ్ మండలంలోని సాంగ్వి, బేల మండలంలోని కంగర్‌పూర్, మంగురూల్, ఆదిలాబాద్ మండలంలోలోని చించుఘట్, బజార్‌హత్నూర్ మండలంలోని దేగాం, బోథ్ మండలంలోని పొచ్చెర, కుచులాపూర్, మర్లపెల్లి చిన్ననీటి ఎత్తిపోతల పథకాలు సంవత్సరాల తరబడి పనిచేయడం లేదు. అంతేకాకుండా ఎలాంటి మరమ్మతులకు నోచుకోక పోవడంతో మూలన పడి కనిపిస్తున్నాయి. అందునా కొన్ని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకుని వాటి ఆనవాళ్లే కనిపించడం లేదు. మరి కొన్నిచోట్ల చిన్నపాటి మరమ్మతులు చేపడితేనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. కానీ ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో రైతులకు నిరాశ తప్పడం లేదు.

విద్యుత్ మోటార్లు మాయం

ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతను ఎవరూ పట్టించుకోక పోవడంతో ఇప్పటికే కొన్నిచోట్ల విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు అపహరణకు గురయ్యాయి. మరి కొన్నిచోట్ల ఉన్నా.. తుప్పుబట్టి పోయి పనికి రాకుండా పోయినట్లు తెలుస్తుంది. ఎత్తిపోతల పథకాలను ప్రారంభించినప్పటి నుంచి నిర్వహణ సమస్యనే ప్రధానంగా వెంటాడుతోంది. ప్రత్యేక సిబ్బందిని నియమించక పోవడంతో అసలు పట్టించుకునే వారే కరువయ్యారు. పలుమార్లు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మరమ్మతులు చేపట్టినా.. ప్రయోజనమే లేకుండా పోయింది. ప్రారంభంలో నీటిపారుదల శాఖ అధికారులే పథకాల నిర్వహణను చేపట్టారు. ఆ తర్వాత నిర్వహణ బాధ్యతను రైతులకు అప్పగించడంతో అసలు సమస్య మొదలైంది. రైతులకు అవగాహన లేకపోవడం, మరమ్మతులకయ్యే ఖర్చులకు అవసరమైన డబ్బులు చేతిలో లేకపోవడంతో సరైన నిర్వహణ లేక పథకాలు నిరుపయోగంగా మారాయి. చాలాచోట్ల పైపులైన్‌లు పూర్తిగా ధ్వంసమైపోయి కనిపించకుండానే పోయాయి. మొత్తానికి రైతులు, అధికారులకు పట్టింపే లేకపోవడంతో సాగునీటి పథకాలన్నీ ప్రస్తుతం వృథాగా మారాయంటున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం చిన్న నీటి పథకాలపై దృష్టి సారిస్తే వేల ఎకరాలు సస్యశ్యామలంగా మారే అవకాశం ఉంది. వేల కోట్లను ఖర్చు చేసి పెద్దపెద్ద ప్రాజెక్టులను నిర్మిస్తున్నా.. ఏళ్ల తరబడి పనులు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. కానీ, చిన్ననీటి పథకాలను అందుబాటులోకి తీసుకొస్తే.. కొంత మేరకైనా సాగునీటి సమస్య తీరుతుందన్న వాదనలు సర్వత్రా వినిపిస్తున్నాయి.



మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తేవాలి

: రమేష్, రైతు, బజార్‌హత్నూర్ మండలం



మండలంలో దేగామ చెరువు సమీపంలో ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం నిర్మించింది. కానీ మరమ్మతులు చేపట్టక పోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తెస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. విద్యుత్ మోటార్లకు మరమ్మతులు చేపడితే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఎత్తిపోతల పథకాలను అందుబాటులోకి తేవాలి.

చిన్నపాటి మరమ్మతులు ఉంటే చర్యలు తీసుకుంటాం

: కె.రవీందర్, ఈఈ, నీటిపారుదల శాఖ, ఆదిలాబాద్

చిన్నపాటి సమస్యలు ఉన్న ఎత్తి పోతల పథకాల మరమ్మత్తులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పలు ఎత్తిపోతల పథకాల పరిస్థితిని పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాలు రాగానే పనులను చేపడుతాం. మరమ్మత్తులు చేపట్టిన నిర్వాహణ లేక పోవడమే ప్రధాన సమస్యగా మారింది. అవసరమైన చోట మరమ్మత్తులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

సంక్షిప్త సమాచారం



ఎంపీడీవోగా బాధ్యతలను స్వీకరిస్తున్న శ్రీనివాస్

గాదిగూడ ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నార్నూర్, జూలై 26: గాదగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)గా ఎం.శ్రీనివాస్ శుక్ర వారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఇంతకుముందు నిర్మల్ జిల్లా కుబేర్ మండల అభివృద్ధి అధికారిగా పని చేస్తూ బదిలీపై వచ్చారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, గ్రామస్థులున్నారు.

కళాశాలలో ఆకస్మిక తనిఖీ

ఇంద్రవెల్లి, జూలై 26: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా మాధ్యమిక విద్య అధికారి సి.రవీందర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం పరీక్షల ఫలితాలపై సమీక్షించారు. అలాగే 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. అలాగే అధ్యాపకుల పనితీరు, గత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు వచ్చిన మార్కులు, పాస్ పర్సంటేజీలపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశించారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ బి.ధనరాజ్, కళాశాల అధ్యాపకులు రాథోడ్ శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట ఆడితే కఠిన చర్యలు

జైనథ్, జూలై 26: ఆదిలాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రజలు పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి హెచ్చరించారు. మండల పోలీసులతో కలిసి రెండు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా మండలంలోని గిమ్మాలో పేకాట స్థావరాలపై దాడిచేసి నరేందర్, రమేష్, కిషన్, రామన్న, గౌరన్న, పరమేశ్వర్ అనే ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వారి వద్ద గల సుమారు రూ.15వేలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక చర్యలను పూర్తిగా రూపుమాపుతామన్నారు. ఇందులో రూరల్ సీఐ సాయినాథ్, ఎస్సై పురుషోత్తం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

టీజీవీపీ పోస్టర్ల ఆవిష్కరణ

ఆదిలాబాద్ అర్బన్, జూలై 26: తెలంగాణ విద్యార్థి పరిషత్(టీజీవీపీ) 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను శుక్రవారం టీజీవీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా ఏర్పడ్డ టీజీవీపీ అనతి కాలంలోనే రాష్ట్రంలోనే ప్రశ్నించే గొంతుకగా పేరు సాధించిందన్నారు. టీజీవీపీ పోరాట ఫలితంగానే విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యాయని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యారంగ సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

వీర సైనికులను స్మరించుకోవాలి

● అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ● జిల్లావ్యాప్తంగా ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం ● నివాళులర్పించిన నాయకులు, ప్రజలు

ఆదిలాబాద్ అర్బన్, జూలై 26: దేశ రక్షణతో పాటు ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన వీర సైనికులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. శుక్రవారం 25వ కార్గిల్ విజయ్ దివస్‌ను సనాతన హిందూ ఉత్సవ సమితి, మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ పార్కులో గల అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు ముఖ్య అతిథులను గౌరవంగా స్వాగతించారు. అనంతరం అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం సరిహద్దులో కుటుంబాలకు దూరం గా ఉంటూ రక్షణగా ఉంటూ ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తున్న సైనికులను గుర్తుంచుకోవాలన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను వదులుతున్న అమరుల త్యాగాలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ప్రతీఒక్కరు దేశరక్షణ కోసం పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు, ఎన్‌సీసీ కమాండర్, క్యాడెట్లు తదితరులున్నారు.

అలాగే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళు లర్పించారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో పాటు పార్టీ శ్రేణులు పుష్పాంజలి సమర్పించి నినాదాలు చేశారు. ప్రజల ప్రాణాల కోసం సైనికులు వారి ప్రాణాలను త్యాగం చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిమ్మా సంతోష్, నగేష్, శ్రీలేఖ, బీడీచారి, బండారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే, బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు అజయ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, నాయకులు అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి సమర్పించి త్యాగాలను స్మరించుకున్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేస్తున్న సైనికులకు తమవంతు బాధ్యతగా వారి కుటుంబాలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, పవన్‌నాయక్, ప్రకాష్, నాయకులు సాజిదొద్దిన్, పండ్ల శ్రీను, ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.

● ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో..

ఆదిలాబాద్ రూరల్: ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ కళాశాలలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. ముందుగా మున్సిపల్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. అనంతరం కళాశాలలో డాక్యుమెంటరీని ప్రదర్శించారు. విద్యార్థులకు వక్తృత్వ, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అంతకుముందు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనిత, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ అనిత, విద్యార్థులు



సుంకిడిలో జవాన్‌ను సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఆదిలాబాద్‌లో నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



.. సనాతన హిందూ ఉత్సవ సమితి నాయకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు

ఇంద్రవెల్లి: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ ఎస్‌ఎస్ పాఠశాలలోని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో దేశ సైనికులు వీరోచితంగా పోరాడి శత్రువులను తరిమి కొట్టారని గుర్తు చేస్తూ జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు.

తలమడుగు: మండలంలోని సుంకిడిలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ శు క్రవారం ఘనంగా నిర్వహించారు. కార్గిల్ యుద్ధ విజయానికి 25ఏళ్లు అవుతుందని ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ అన్నారు. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా జూలై 26న కార్గిల్ దినోత్సవం జరుపుకుంటారని, ఈ కార్గిల్ యుద్ధం 73 రోజుల పాటు సాగిందని, యుద్ధంలో అధికారిక లెక్కల ప్రకారం 527 మంది భారత సైనికులు వీరమరణం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరరావు, పీఎస్ హెచ్‌ఎం రాజేందర్, ఎన్‌సీసీ ఆఫీసర్ శ్రీనివాస్ స్వామి, పిఐ స్టాఫ్ ఆంజనేయయులు, పీఎస్ హెచ్‌ఎం రాజేందర్, ఆంజనేయులు నందకిషోర్, సుంకిడి గ్రామ ఆర్మీ దేవిదాస్, ఉపాధ్యాయులు గజానన్, రామ్‌రెడ్డి, సుకుమార్, సుజాత, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, జూలై 26: సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి పూర్తిస్థాయి ప్రవేశపెట్టిన బడ్జెట్.. ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, రైతులు వ్యవసాయ రంగంలో నిలదొక్కుకొనే విధంగా రూపొందించిన ప్రజా ఆమోద యోగ్యంగా ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.2,91,159 కోట్లతో రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్‌ను శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు పేద ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకువస్తుందని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాకు కేటాయించిన నిధులు రైతుల్లో ఆనందాన్ని నింపిందన్నారు. పూటగడవని నిరుపేదలకు గూడును సమకూర్చడం ప్రభుత్వం కర్తవ్యంగా భావించి ఇందిరమ్మ ఇళ్లు అనే పథకం నూతన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిన్నారు. ఇళ్లు కట్టుకోవడానికి పేదలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం చేస్తుందని, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రూ.6లక్షల సహాయం అందించనుందని, దీంతో గ్రామాల్లోకి పేద సొంత ఇంటి కల నెరవేరుతుందని, సాగునీటి రంగానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేసి వాస్తవ బడ్జెట్ రూపొందించారని వివరించారు.




భద్రాచలం ఐటీడీఏ ఏపీవో భీం మృతి పట్ల మౌనం పాటించి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ నాయకులు

● ఏపీవో పెందూర్ భీం మరణం బాధాకరం

ఉట్నూర్, జూలై26: భద్రాచలం ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ భీం మృతి బాధాకరమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దస్తూరాబాద్ మండలం మల్లాపూర్ గ్రామవాసి భద్రాచలంర ఐటీడీఏ ఏపీవోగా విధులు నిర్వహిస్తూ అకాలమృతి చెందడం బాధగా ఉందన్నారు. గతంలో ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో విధులు నిర్వర్తించాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు.




SUPER HIT నేడే చూడండి


సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,6.00
GLOBAL CINEMAS RELEASE

29న నిధి అప్కేనికత్‌పై అవగాహన శిబిరం

నిర్మల్ కల్చరల్, జూలై 26: ఈ నెల 29న భవిష్యత్ నిధి సంస్థ అప్కే నిక త్‌పై ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్మల్ మున్సి పల్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. సభ్యుల ఫిర్యాదుల పరిష్కారం, సమాచార మార్పిడి, నెట్ వర్క్ పని చేసే విస్తృత భాగస్వామ్యంపై అవగాహన ఓట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్మిక సంఘాలు, యజమానులు పాల్గొని సమస్య లు పరిష్కరించుకోవాలని సూచించారు.



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
SRI VIJAYA FILMS

HIT SUPER HIT నేడే చూడండి

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30am
SMK FILMS THRO PRK FILMS 9154578901/8919077130




BOOK YOUR TICKETS NOW
IN 4DX AT
PVR - INOX (SUJANA FORUM PRESTIGE MALL KPBH | ERRAMANZIL)
FARNAZ

కళాశాలలో యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ శిబిరం

దిలావర్‌పూర్, జూలై 26 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం డాక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యూనివర్సల్ హెల్త్ స్క్రీని ంగ్ నిర్వహించారు. విద్యార్థుల హైట్, వెయిట్‌తో పాటు ఆరోగ్య సమస్య లను పరిశీలించి వారి సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను సూచిం చారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని, మీరు తీసుకునే ఆహార ంలో పోషకాలు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అంటు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి పట్వారీ నవీన్‌కుమార్, సీనియర్ అధ్యాపకులు సత్యపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

ఆగస్టు 2న బ్రహ్మాండమైన విడుదల


SKML MOTION PICTURES 9299992173

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 6వ వారం

శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
PARAM JYOTHI FILMS 9848028739

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 5వ వారం
తగ్గించబడిన టికెట్ రేట్లు: మల్టీప్లెక్స్: 295/-, 350/-, సింగిల్ స్క్రీన్: 175/-, 110/-, 50/-


సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
GLOBAL CINEMAS RELEASE


జపాన్ కంపెనీ తయారు చేసిన మందులను లాంచ్ చేస్తున్న దృశ్యం

సుంకిడి రైతులతో
జపాన్ బృందం సభ్యుల సమావేశం

తలమడుగు, జూలై 26: మండలంలోని సుంకిడి గ్రామంలో శుక్రవారం గ్రామ రైతులతో జపాన్‌కి చెందిన బృందం సభ్యులతో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జపాన్ బృందం సభ్యులు మాట్లాడుతూ.. రైతులు పండించే పంటలు అధిక దిగుబడి సాధించేందు కు నాణ్యమైన కంపెనీ మందులను వాడాలని కోరారు. రైతుల ప్రయోజ నార్థం వారికి ఉపయోగపడే విధంగా తక్కువ ధరకే లభించే మందులను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జపాన్ కంపెనీ అధికారులు నిహాన్ నౌయకు కంపెనీకి అనుసంధానమైన నోచినో ఇండియా కంపెనీ పెద్దలు, యేసుకితొ షై, అంజయ్, తుముక, వెంకట సాయి, దేవేందర్‌రెడ్డి, నరేష్ అనిశెట్టి రైతులతో వారి పంట సాగులో సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పురుగు మందులు వాడే విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్త లు, వారి కంపెనీలో నూతనంగా ఉత్పత్తి అయిన టైచి పెనుబంక, పచ్చ దోమ, తామర పురుగు, ఆకు ముచ్చ నివారణకు, జింగాల తెల్లదోమ, పిండి నల్లి నివారణ మందుల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో నిచినో కంపెనీ ప్రతినిధులు శేఖర్, వినయ్‌కుమార్, భూమన్న, సన్కిడి గ్రామ మాజీ సర్పంచ్ గెల్ల మహేందర్, మాజీ ఎంపీటీసీ గెళ్ల వెంక ట్‌లు పాల్గొన్నారు.



చోరీ జరిగిన వైన్స్

రూ. రెండు లక్షల విలువ చేసే మద్యం చోరీ

బజార్‌హత్నూర్, జూలై 26: మండలంలోని గిర్నూర్ గ్రామ పరిధిలోని సాయిలక్ష్మీ వైన్స్‌లో రాత్రి దొంగలు సుమారు రెండు లక్షలకు పైగా విలువ చేసే మద్యాన్ని చోరీ చేశారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల మేరకు అర్ధ రాత్రి సమయంలో దొంగలు వైన్స్ షటర్‌ను ఇనుప రాడ్లతో తెరిచి అందులో ఉన్న మద్యాన్ని దొంగలించారని దాని విలువ సుమారు రెండు లక్షల విలు వ ఉంటుందని తెలిపారు. వైన్స్ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, క్లూస్‌టీం సభ్యులు పాల్గొన్నారు.

బోడ కాకరకాయ కిలో రూ.400

తాంసి, జూలై 26: వర్షాకా లంలో లభ్యమయ్యే బోడ కాకర కాయకు డిమాండ్ భారీగా పెరి గింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని కూరగాయల మార్కెట్‌లో కిలో బోడకాకర కాయ రూ.400 పలుకుతోంది. ధర కాస్తా ఎక్కు వగానే ఉన్నా ఆరోగ్య ప్రయోజ నాలు ఉండడంతో చాలా మంది వీటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.



అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు
న్యాయవాదుల సన్మానం

ఖానాపూర్, జూలై 26: ఖానాపూర్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్‌గా నూతనంగా నియమితులైన దేవేందర్‌కు శుక్రవారం న్యాయవాదు లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యత లు స్వీకరించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేవేందర్‌తో పాటు బది లీపై వెళ్లిన రామకృష్ణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖానాపూర్ ఇన్‌చార్జి మేజిస్ట్రేట్ అజయ్ కుమా ర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ న్యాయవాదులు బాశెట్టి శివ, షబ్బీర్ పాషా, వెంకటేష్ తదితరులున్నారు.

అక్రమ విద్యుత్ వినియోగిస్తే కేసులు తప్పవు

బోథ్, జూలై 26: రాష్ట్ర ప్రభుత్వం 200 లోపు యూనిట్లు వినియోగించిన విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని అయితే కరెంట్ మీటర్లు లేకుండా విద్యుత్‌ను వినియోగించవద్దని, ఆ విధంగా విని యోగించినట్లయితే కేసులు తప్పవని విద్యుత్ శాఖ విజిలెన్స్ సీఐ ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కౌటా(బి) గ్రామంలో విద్యుత్ విని యోగదారులతో సమావేశమై అక్రమ విద్యుత్ వాడవద్దని వివరించారు. ప్రతీ ఇంటికి మీటర్ బిగించుకోవాలని, లేకుంటే కేసుల్లో ఇరుకోవాల్సి వస్తుం దని వివరించారు.

మల్టీప్లెక్స్: 150/-, సింగిల్ స్క్రీన్: 110/- 80/- 50/-


సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
MYTHRI MOVIE DISTRIBUTORS LLP


చెరువు అలుగు వద్ద చేపల కోసం వచ్చిన జనం

చేపల కోసం ఎగబడిన జనం!!


చేపలను పట్టుకుని వెళుతున్న యువకులు

బోథ్, జూలై 26: మండలంలోని కరత్వాడ చెరువు శుక్రవారం నిండింది. దీంతో అలుగు ముత్తడిపై నుంచి నీరు కిందకు వస్తుండడంతో చెరువులో ఉన్న చేపలు ముత్తడి పైనుంచి కిందికి దూకాయి. అయితే చేపల కోసం బోథ్‌తో పాటు పలు గ్రామాలకు చెందిన వారు భారీ సంఖ్యలో తరలివచ్చి చేపలను పట్టుకుని వెళ్లారు.

వర్షానికి కూలిన ఇల్లు

ఇంద్రవెల్లి, జూలై 26: గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి మండల కేంద్రంలోని భీంనగర్ కాలనీలో గురువారం అర్థరాత్రి సమయంలో ఇల్లు ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో ఇంటి యజమాని విటికర్ దిలీప్ భార్య, పిల్లలతో కలిసి ఇంటిలో నిద్రిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. కాగా, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని బాధితులు కోరారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ గిత్తే ఆశాబాయి, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సూఫీయాన్, ఆర్ఐ మెస్రం లక్ష్మణ్‌రావులు కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. ఆర్ఐ బాధితుల ఇంటి వివరాలను నమోదు చేసి నష్టపరిహారం అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపించామని తెలిపారు.

'ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది'

నార్నూర్, జూలై 26: ఎన్నికల వేళ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను చాలా వరకు మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గాంధీచౌక్ దగ్గర పార్టీ నాయకులు, ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతం సాగు చేస్తున్న దళిత రైతులకు పెద్దఎత్తున్న అన్యాయం జరుగుతోందన్నారు. గత యాభై ఏళ్లకు పైబడి ఇక్కడ జీవన ఉపాధి కోసం భూములని సాగు చేస్తూ అనేక కష్టాలు ఎదురించి పంటలు సాగు చేస్తున్న షెడ్యూల్ కులాల రైతుల దగ్గర భూమి హక్కు పత్రాలు లేక వారికి రైతు రుణమాఫీ జరుగడం లేదు. రైతుభరోసా వచ్చేలా లేదు కనీసం అనివార్య కారణాల వల్ల ప్రాణాలు పోయిన రైతు కుటుంబానికి భీమా లేదు. దీంతో పాటే ఇతరాత్ర సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో నాయకులు సురేష్ అడే, కనక ప్రభాకర్, చంద్రశేఖర్ లోకం డేనాగోరావు, సయ్యద్‌కాసిం, ఫిరోజ్, సుభాష్, రాథోడ్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

సాలెవాడ పాఠశాలలో వన మహోత్సవం

ఉట్నూర్, జూలై 26: మండలంలోని సాలెవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాలెవాడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాదవ్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జాదవ్ చంద్రకాంత్ విద్యార్థులకు మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీవో ఎత్మబాయి, నాగుపటేల్, జీపీ వర్కర్, విద్యార్థులు, తదితరులున్నారు.


కాలనీలో బురదమయంగా మారిన రోడ్లు


మురికి కాల్వల చుట్టు పెరిగిన పిచ్చిమొక్కలు


దుర్గంధం వదజల్లుతున్న గోవధశాల పరిసరాలు

ఇందిరమ్మ కాలనీలో.. ఇబ్బందులెన్నో!!

● కాలనీలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీలు ● రోజుల తరబడి వెలగని స్ట్రీట్ లైట్లు ● బురదమయంగా మారిన అంతర్గత రోడ్లు ● గోవధ శాలతో భరించలేని దుర్గంధం ● కనీస వసతులు కల్పించాలంటున్న స్థానికులు


ఆదిలాబాద్ పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీ

ఆదిలాబాద్ రూరల్, జూలై 26: ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ఏర్పడి దశాబ్ద కాలమైనా.. కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదు. ఈ కాలనీలో దాదాపు 400కు పైగా నివాస గృహాలు ఉండగా.. వెయ్యి మంది ప్రజలు నివసిస్తున్నారు. కాగా విద్యుత్, మంచి నీరు, రోడ్లు, మురికి కాల్వలు, అంతర్గ త రహదారులు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలోనైతే వారి కష్టాలు వర్ణనాతీతం. నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే కాలనీకి వస్తారని, అపరిశుభ్రత వాతావరణంలో ఈ కాలవాసులు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నా.. పట్టించుకునే వారు కరువయ్యారంటున్నారు.

రాత్రి అయితే అంధకారమే..

కాలనీల్లో విద్యుత్ స్తంభాలు అయితే ఉన్నాయి కానీ.. రాత్రి వాటికి వీధి బల్బులు వెలగక అంధకారం అలముకుంటుంది. దీంతో పట్టణంలోకి కూలినాలి పనులకు వెళ్లి.. రాత్రిపూట వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు. అలాగే రాత్రి అయ్యిదంటే చాలు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. వీధి బల్బులు లేక కాలనీలో చెత్తా చెదారం పోగయి పాములు సంచరిస్తున్నాయని, అయినా కూడా ఎలాగోలా బతుకుతున్న పరిస్థితి ఉందటున్నారు. వీధి బల్బుల గురించి కూడా కౌన్సిలర్లు, స్థానికులు అధికారులకు చెప్పిన ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా, ఈ కాలనీలో మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోక అస్తవ్యస్తంగా మారింది. పూడుకపోయిన మురికి కాలువలతో దోమలు వృద్ధి చెంది విష జ్వరాలకు కారణమవుతున్నాయి.

● కాలనీ అంతా బురదమయం

ఈ కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు లేకపోవడం, పట్టణానికి వెళ్లే లింకు రోడ్డు పూర్తిగా లేక వర్షాకాలం అయితే వాహనాల సంగతి అటువంటి ఉంచితే నడవడానికి కూడా కష్టంగా ఉంటుంది. మట్టి రోడ్లయినా సరిగ్గా లేక.. గుంతలు ఏర్పడి రోడ్లు అధ్వనంగా తయారయ్యాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా, పట్టణ శివారులో ఉన్న ఈ కాలనీకి వెళ్లే దారిలో.. దుర్గంధంతో ముక్కు మూసుకునే పరిస్థితి నెలకొంది. ఇక్కడ కొందరు అక్రమంగా గోవధశాలను నిర్వహిస్తూ.. తమ వ్యాపారం చేసుకుంటున్నారు. దీంతో అక్కడి కళేబరాల దుర్గంధంతో వచ్చే వాసనకు పిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి చేటు తెస్తున్నాయి. అంతేకాకుండా ఇక్కడి గోవధశాల గురించి ఎన్నిసార్లు అధికారులకు, నాయకులకు విన్నవించినా.. ఫలితం దక్కలేదని స్థానికులు వాపోతున్నారు.

● కాలనీ కష్టాలు తీరేనా?!

ఎప్పుడో కాంగ్రెస్ సర్కారు హయాంలో పేదల కోసం ఇక్కడ ఇందిరమ్మ ఇళ్ల నిర్మించడంతో ఇందిరమ్మ కాలనీ ఏర్పడింది. ఇది సంతోషకరమైన అయినా.. ఆ తర్వాత అభివృద్ధి సంగతి అటుంతే.. కనీస సౌకర్యాలకు దూరంగా అంటూ వస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉన్నందున ఆ సర్కారు శ్రద్ధ చూపితే ఇందిరమ్మ కాలనీ కనీసంగా అభివృద్ధి చెందుతుందని స్థానికులు భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్ తమ కాలనీ గురించి శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

ఎక్కడి సమస్యలు అక్కడే..

: గంగవ్వ, కాలనీవాసి



గత పదేళ్ల నుంచి మా కుటుంబం అంతా ఇక్కడే నివాసిస్తున్నాం. కానీ కాలనీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. కాలనీలో పలు సమస్యలు ఎక్కడికక్కడ అలాగే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని కోరుతున్నాం.

పట్టించుకునే వారే కరువయ్యారు..

: ప్రణయ్ చారి, కాలనీ వాసి



మా కాలనీలో విద్యుత్ దీపాలు వెలగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అలాగే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వ్యాధుల బారిన పడుతున్నాం. గోవధవాలను తొలగించాలని చాలాసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదు. మా కాలనీ సమస్యలు ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నాం.

కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

: ఖమర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్, ఆదిలాబాద్



ఇందిరమ్మ కాలనీకి సంబంధించి సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం. కాలనీలో మురికి కాలువలు నిరంతరం పరిశుభ్రం అయ్యేలా చూస్తాం. అలాగే స్ట్రీట్ లైట్స్ వెలిగేలా చూస్తాం. అంతర్గత రహదారులపై మొరం వేయించి తాత్కాలికంగా మరమ్మతులు చేపిస్తాం. గోవధశాలను తొలగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, త్వరలోనే గోవధశాలను వేరే చోటకి తరలిస్తామన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్ : డీసీసీబీ చైర్మన్

ఆదిలాబాద్ అర్బన్, జూలై 26:అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని, అందుకే భారీ మొత్తంలో రూ.2లక్షల 91వేల 150 కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాసేవ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీలకు 33వేల కోట్లు, ఎస్టీలకు రూ.17వేల కోట్లు, బీసీలకు రూ.9200 కోట్లు, మైనార్టీలకు రూ.3వేలు కోట్లు, రైతాంగానికి రూ.72వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించారన్నారు. కానీ బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం బడ్జెట్‌పై కాంగ్రెస్‌ను విమర్శించడం సరికాదన్నారు. బీజేపీ కేంద్ర బడ్జెట్‌లో ఆదిలాబాద్‌లో టెక్స్‌టైల్ పార్కు, సీసీఐ పునరుద్ధరణ, ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్‌కు మొండి చేయి చూపించిందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు సరిసమానంగా 8 మంది ఎంపీలు ఉన్నా కూడా తెలంగాణ, ఆదిలాబాద్‌కు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. బీఆర్ఎస్ తన పదేళ్లలో పథకాలకు సగం సగం నిధులే కేటాయించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనపై వీరికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి బడ్జెట్‌తో పాటు పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు.

గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి : వైద్యురాలు

జైనథ్, జూలై 26: మండలంలోని ఆయా గ్రామాలలో గల గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని గిమ్మా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సూచల అన్నారు. శుక్రవారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన జామ్ని హెల్త్‌సబ్ సెంటర్‌లో వైద్య ఆరోగ్య శిబిరాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళ గర్భిణులకు స్రూనింగ్ టెస్టులను నిర్వహించి మందులను అందజేసి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఇందులో సీహెచ్‌వో ఇక్రమొద్దిన్, హెచ్‌ఈవో అనిత, ఏఎన్ఎంలు అనసూయ, అడెల్లా, ల్యాబ్ టెక్నీషియన్ నజీమొద్దిన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమర జవాన్లకు ఘన నివాళులు

నిర్మల్ జిల్లాలో కార్గిల్ విజయ్ దివస్


కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

నిర్మల్ కల్చరల్, జూలై 26 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని కస్బా ఉన్నత పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ శుక్రవారం నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారి వై.సాయన్న ఆధ్వర్యంలో క్యాడెట్లు అమర జవాన్లకు ఘన నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. సాయుధ బలగాల ధైర్య సాహసాలు గుర్తు చేసుకున్నారు. భారత సైనికులు ప్రాణాలకు తెగించి వీరోచితంగా పోరాడి పాక్ సైన్యాన్ని తరిమికొట్టారని అన్నారు. 73 రోజులపాటు సాగిన యుద్ధంలో 527 మంది భారత సైనికులు వీర మరణం పొందారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. డీఈవో రవీందర్‌రెడ్డి, పరీక్షల నిర్వహణ అధికారి సిద్ధ పద్మ, ప్రధానోపాధ్యాయురాలు టి.వాణి, ఎంఈవో శంకర్, నోడల్ అధికారి తోడిశెట్టి పరమేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో కార్గిల్ దివస్..

నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లాన్స్ నాయక్ కుల్దీప్‌సింగ్, హవాల్దార్ సోలంకి సంజయ్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ జే. భీంరావు లెఫ్టినెంట్‌గా వ్యవహరించి మాట్లాడుతూ... సైనికుల వీరోచిత పోరాటం వల్లనే పాక్ సైనికులను తుదముట్టించడం జరిగి చారిత్రాత్మక కార్గిల్ విజయం సాధించామన్నారు. దేశ ప్రజలు ఈ స్ఫూర్తి గుండెల నిండా నింపుకున్నారని అన్నారు. అమరులను స్మరిస్తూ ఘన నివాళులర్పించారు. సైనికుల విలువైన త్యాగాలను మరువలేనివని కొనియాడారు. సమన్వయకర్త నర్సయ్య, అధ్యాపకులు పీజీరెడ్డి, డాక్టర్ శంకర్, రమాకాంత్ గౌడ్, సరితారాణి, ఉమేష్, అతిక్ బేగం, ఎన్‌సీసీ వాలంటీర్లు పాల్గొన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు ఘన సన్మానం

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్రశాఖ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్గిల్‌వార్‌లో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం జిల్లాలో ఉన్న ఆర్మీ విశ్రాంత ఉద్యోగులను బీజేవైఎం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్ మాట్లాడుతూ... మన దేశాన్ని రక్షించడంలో సరిహద్దుల్లో అహర్నిశలు కాపలా ఉంటూ శత్రుదేశాలు మన దేశం మీద దాడి చేయకుండా వాళ్ల ప్రాణాలను సైతం అర్పించి మన దేశాన్ని సంరక్షించడంలో ఆర్మీ ప్రముఖపాత్ర వహిస్తుందన్నారు. మనదేశ పౌరులు కూడా ఆర్మీలో ప్రధానపాత్ర పోషిస్తూ మన దేశాన్ని రక్షించడంలో యువకులు ముందుండాలని, మన దేశం సుభిక్షంగా ఉండాలంటే ఆర్మీతో మాత్రమే సాధ్యం. యువకులు దేశం పట్ల బాధ్యతతో ముందుంటూ దేశాన్ని రక్షించడంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పోలాస భరత్, అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ గిల్లీ, కోశాదికారి సోను నాయక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల కార్తీక్, జిల్లా నాయకులు సుంకరి సాయి, ఆరే రాహుల్, దివాకర్, సతీష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.


విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు సన్మానిస్తున్న దృశ్యం

దిలావర్‌పూర్ : కార్గిల్ విజయ్‌దివస్‌ను సిర్గాపూర్‌లోని ఫ్లేయర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కేవీ నరసింహారెడ్డి ప్రసంగిస్తూ సైనికులు ఎన్నో కష్ట, నష్టాలను అనుభవిస్తూ వారు దేశానికి అందిస్తున్న సేవలు, గొప్పతనాన్ని వివరించారు. తమ ప్రాణాలు పణంగా పెట్టి మనకోసం సైనికులు రాత్రింబవళ్లు కాపలా కాస్తూ రక్షిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అకాడమిక్ ఇన్‌చార్జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘన నివాళులర్పించిన బీజేపీ శ్రేణులు

భైంసా : కార్గిల్ అమరవీరులకు భైంసా డివిజన్ బీజేపీ శ్రేణులు ఘన నివాళులర్పించాయి. శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో కార్గిల్ పోరులో ప్రాణత్యాగాలు చేసి అమరులైన సైనికుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగర్ నారాయణరెడ్డి, భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేష్‌బాబులు మాట్లాడుతూ కార్గిల్ సెక్టార్‌లో అక్రమణకు వచ్చిన శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా భారత సైనికులు పోరాటం చేశారని గుర్తు చేశారు. కొంతమంది సైనికులు ప్రాణత్యాగాలు చేసి అక్రమణను, చొరబాట్లను నియంత్రిచారని పేర్కొన్నారు. సైనికుల త్యాగనిరతి మూలంగానే కార్గిల్ విజయం సాధ్యమయ్యిందన్నారు. దేశానికి రక్షణ కవచంగా సైనికులు నిత్యం అప్రమత్తంగా ఉండి శత్రు దేశాల నుంచి భారత ప్రజానీకాన్ని అనుక్షణం కాపాడుతున్నారని వెల్లడించారు.ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకుంటూ భారత సైనికులను గౌరవించాలని అకాంక్షించారు. ఇందులో బీజేపీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి భూ కిరణ్, ముథోల్ నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ రవి, పార్రీట ప్రతినిధులు గాలి రాజన్న, శంకర్, అల్లకొండ కిషన్, మానిక్ దగ్డేలతో పాటు పలువురు పాల్గొన్నారు.


కుంటాల శాంతికేతన్ పాఠశాలలో కార్గిల్ వీరులకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కుంటాల మండల కేంద్రంలో..

కుంటాల, జూలై, 26: మండల కేంద్రం కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా 1999 యుద్ధ వీరులకు ఘనంగా నివాళులర్పించారు. వారు మన దేశానికి చేసిన సేవలకు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. భారత దేశం- పాకిస్తాన్‌ల మధ్య దాదాపు 84 రోజుల పటు జరిగిన యుద్ధంలో 26 జూలై 1999న భారత దేశం ఘన విజయం సాధించిందని ప్రిన్సిపాల్ సంతోష్ అన్నారు. ప్రతి భారతీయుడు సైనికుల త్యాగం, ధైర్యాన్ని స్మరించుకోవాలని డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.


సిర్గాపూర్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు


భైంసాలో కార్గిల్ అమరవీరుల చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ ప్రతినిధులు

మొక్కల పెంపకాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలి

భైంసా, జూలై 26 : వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాటుతున్న మొక్కల పెంపకాన్ని విద్యార్థులందరూ బాధ్యతాయుతంగా చేపటాలని భైంసా టౌన్ సీఐ రాజారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ చందులాల్, బీజేపీ రాష్ట్ర ప్రతినిధి బాజీరావ్‌లు పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని పులేనగర్ సుభద్రవాటిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవములో భాగంగా నిర్వహించిన సాముహిక మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను నాటి పెంచడమే ప్రధాన మార్గమన్నారు. నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగేంత వరకు పరిరక్షించాలని సూచించారు. ఇందులో పాఠశాల అధ్యక్షులు రమేష్ మహాశెట్టివార్, సమితి సభ్యులు ఎర్రావర్ బాలాజీ, ప్రతినిధులు చొండి రాజేశ్వర్, నాగమణి లింగన్న, ప్రధానోపాధ్యాయులు దేవేందర్‌లతో పాటు ప్రబంధకారిణి ప్రతినిధులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగవ రోజుకు నిరసన దీక్ష

భైంసా, జూలై 26 : మౌలిక వసతులన్నింటిని కల్పించి తమకు వెంటనే ఇళ్లను అప్పచెప్పాలని డిమాండ్ చేస్తూ భైంసా డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు చేపట్టిన నిరసన దీక్షలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. డబుల్ బెడ్ రూమ్ గృహసముదాయ స్థలి వద్ద లబ్దిదారులు చేపట్టిన నిరసన దీక్ష శిభిరాన్ని శుక్రవారం సీపీఐ(ఎంఎల్) జిల్లా ప్రతినిధి జె.రాజు తమ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా (సీపీఐఎంఎల్) న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మాట్లాడుతూ ఎడాది క్రితం లక్కీ డ్రా ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసిన అధికార యంత్రాంగం ఇప్పటి వరకు వారిక ఇళ్లను కేటాయించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గత నెలన్నర రోజులుగా లబ్దిదారులు ఇళ్ల కొరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధుల చుటూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ఇకనైనా కాలయాపనకు తావు లేకుండా లబ్దిదారులకు ఇళ్లు అప్పచెప్పాలని డిమాండ్ చేశారురు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారులకు మద్దతుగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. దీక్ష శిభిరం వద్ద అధికారులపై ఒత్తిడి తీసుకవచ్చేందుకు గాను రోజుకో రీతిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు శుక్రవారం మోకాళ్ల నిలబడి ప్రదర్శనలు చేపట్టారు.

డిగ్రీ కళాశాల కోసం భవనం పరిశీలన

ముథోల్, జూలై 26 : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో నూతనంగా డిగ్రీ కళాశాల ఇటీవల మంజూరైంది. త్వరలో తరగతులు ప్రారంభం కానున్నాయి. దీంతో తాత్కాలికంగా నూతన డిగ్రీ కళాశాల కోసం స్థానిక గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన పాత భవనాన్ని శుక్రవారం రోజు తహసీల్దార్ శ్రీకాంత్, డీటీడబ్ల్యూవో అంబాజీ పరిశీలించారు. భవనంలో ఉన్న వసతులను పరిశీలించి పలు వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు వారు పేర్కొన్నారు.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

ముథోల్, జూలై 26 : మండలంలోని విట్టోలి గ్రామానికి చెందిన గంగా సాగరకు శుక్రవారం తెల్లవారు జామున పురిటినొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది గంగాసాగరను ఆసుపత్రికి తరలించే క్రమంలో తరోడా గ్రామ సమీపంలో 108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం జరిగి మూడువ కాన్పులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు సురక్షితంగా ఉన్నట్లు 108 సిబ్బంది ఈఎంటీ పండరి, పైలట్ నస్రు ల్లాఖాన్ తెలిపారు. చికిత్స కోసం భైంసా ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బందికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower : KONDRAN BHUCHANNA S/o POCHANNA KONDRA, R/o, H.NO2-4-70 KOLIPURA, Mandal & Dist. Adilabad. Property holder : POSANI W/o KONDRA BHUCHANNA R/o, H.NO. 2-4-70, KOLIPURA, Mandal & Dist. Adilabad. R/o, by mortgage of the schedule property mentioned below. The above prospective loanee agreed to create first charge against property mentioned below infavour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 5 days of this notice. The objection raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan.


SCHEDULE A

The Open Plot No. 91, Measuring 40X60 = 2400.00Sft or 266.66Sq. Yards or 222.96 Sq. Miters, In Sy.No: 343/2, Part of H.NO; 1-1-48/91/1, Situated at Anukunta G.P, Adilabad Town & District, Locality Valmiki Nagar (P.H Colony) Newly Merged in Adilabad Municipality, Within the limits of Adilabad Municipality, Dist. Adilabad, Under the jurisdiction of Registration District & Sub-District Adilabad.

Bounded as follows:

East: House of Tokala Saritha, **West:** House of Yeduru Ashok, **North:** Road, **South:** Road

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500





ఓల్టేజీ నియంత్రణకు కెపాసిటర్ బ్యాంకులు

- ఎన్‌పీడీసీఎల్‌లో ప్రయోగాత్మకంగా అమలు
- జిల్లాలో సబ్‌స్టేషన్‌ల వారీగా ఏర్పాటు
- పవర్ ఫ్యాక్టర్ మెరుగుకు తోడ్పాటు
- హై,లో ఓల్టేజీలతో జరిగే నష్టాలకు చెక్

నిర్మల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : గత కొన్నేళ్ల నుంచి హై, లో ఓల్టేజీల కారణంగా పెద్ద ఎత్తున వ్యవసాయ మోటార్లు కాలిపోవడం, ఇండస్ట్రీయల్ ఫీడర్‌లకు సంబంధించిన మోటార్‌లు కాలిపోతున్న సంఘటనలు అటు రైతులను ఇటు పారిశ్రామికవేత్తలను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నాయి. మోటార్లు కాలిపోతున్న సంఘటనలు ఈ రెండు వర్గాలకు ఆర్థికంగా కూడా భారమవుతున్నాయి. చాలా ఏళ్ల నుంచి ఎన్‌పీడీసీఎల్ సంస్థ ఈ సమస్యను పరిష్కరించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. ఎట్టకేలకు ఈ సమస్యకు ఎన్‌పీడీసీఎల్ సంస్థ ఓ పరిష్కారాన్ని కనుగొంది. హై, లో ఓల్టేజీ నియంత్రణ కోసం సబ్‌స్టేషన్‌లు, 11 కేవీ లైన్‌ల వారీగా కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు ఈ సంస్థ సిద్ధమైంది. ఇందులో భాగంగానే ఇప్పటికే కొన్ని సబ్‌స్టేషన్, 11 కేవీ లైన్‌లకు ఈ కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. కెపాసిటర్ బ్యాంకులు విద్యుత్ సరఫరాను నియంత్రించడంలో తోడ్పడతాయని సంబంధిత అధికారులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికే నిర్మల్ జిల్లా సర్కిల్ పరిధిలో 13 కొత్త కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. ఇంకా మరికొన్ని సబ్‌స్టేషన్‌లు, 11 కేవీలైన్‌లకు కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటుతో సబ్‌స్టేషన్, 11 కేవీలైన్‌ల మధ్య విద్యుత్ సరఫరా ఓవర్‌లోడ్ కాకుండా నియంత్రించబడుతుందని విద్యుత్‌శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఒక్కో సబ్‌స్టేషన్‌లో ఒకటి లేదా రెండు మెగా వాట్ వీఏఆర్ కెపాసిటర్లు ఏర్పాటు చేస్తుండగా 11 కేవీ లైన్‌లో మాత్రం 600 మెగావాట్ల కేవీఆర్ కెపాసిటర్లను ఏర్పాటు చేస్తున్నారు. దీని కారణంగా పవర్‌ఫ్యాక్టర్ మెరుగవుతుండడమే కాకుండా వ్యవసాయ పంపుసెట్లు, పారిశ్రామిక ఫీడర్లు ఓల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందంటున్నారు. కెపాసిటర్ బ్యాంకులతో ఇక ఓల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లేనని పేర్కొంటున్నారు. కెపాసిటర్ బ్యాంకులు విద్యుత్ సరఫరా వ్యవస్థలో రియాక్టివ్ పవర్ కాంపెన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్‌ను గణనీయంగా మెరుగుపరుస్తాయని ఎన్‌పీడీసీఎల్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో పాటు సాంకేతిక నష్టాలు కూడా గణనీయంగా తగ్గుతాయని ట్రాన్స్‌ఫార్మర్లపై కూడా సప్లయ్,లోడ్ భారం తగ్గుతుందని అంటున్నారు.

కాలిపోతున్న మోటార్ల సమస్యకు పరిష్కారం

హై,లో ఓల్టేజీ కారణంగా గత కొంతకాలం నుంచి పెద్దఎత్తున వ్యవసాయ మోటార్లు కాలిపోతుండడం రైతులకు శాపంగా మారింది. విద్యుత్ సరఫరాలో నియంత్రణ లోపించడంతో హై,లో ఓల్టేజీలో చోటు చేసుకొని ఈ మోటార్లు కాలిపోతున్నాయి. కాలిపోతున్న మోటార్ల మరమతులకు పెద్దమొత్తంలో ఖర్చు అవుతున్న కారణంగా రైతులకు అది భారంగా మారుతుంది. వ్యవసాయ మోటార్లే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇళ్లలోని ఎలక్ట్రికల్ వస్తువులు తరుచుగా కాలిపోతుండడం సమస్యగా మారుతుంది. అయితే ఈ సమస్య సాంకేతిక అంశాలతో కూడుకున్నందున విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటి వరకు ఏమీ చేయలేకపోయారు. రైతులు తమ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలంటూ విద్యుత్ శాఖ అధికారులు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికి ఆ ప్రచారం ఆశించిన రీతిలో ప్రభావం చూపలేదు. అవగాహన రాహిత్యంతో పాటు ఖర్చు కారణంగా రైతులు కెపాసిటర్లను ఆశించిన మేరకు బిగించుకోవడం లేదు. దీని కారణంగా ఎన్‌పీడీసీఎల్ అధికారులు ఇక సబ్‌స్టేషన్‌లు, 11 కేవీ లైన్‌లకు కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నారు. దీని కారణంగా విద్యుత్ సరఫరా నియంత్రింపబడి హై, లో ఓల్టేజీ సమస్య ఇక తలెత్తదని అంటున్నారు.

రైతులకు ఊరట

ప్రతియేటా హై,లో ఓల్టేజీ కారణంగా మోటార్లు కాలిపోతుండడంతో పంటలకు సాగునీరు అందించుకోలేని పరిస్థితి ఏర్పడుతోంది. మోటార్లు కాలిపోవడంతో వాటి మరమత్తులకు పెద్దమొత్తంలో ఖర్చు అవుతున్న కారణంగా అప్పటికే సాగుకోసం పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టిన రైతులకు ఆ మరమత్తుల భారం ఇబ్బందులు కలిగించేది. దీంతో మోటార్ల మరమత్తులకు సైతం రైతులు అప్పులు చేసేవారు. అయితే ఏళ్ల నుంచి హై,లో ఓల్టేజీ సమస్యలను పరిష్కరించాలంటూ రైతులు చాలా సందర్భాల్లో సబ్‌స్టేషన్‌లను ముట్టడించడం, అలాగే విద్యుత్ కార్యాలయాలను ముట్టడించి ఆందోళనలు చేపడుతున్నారు. అయితే సాంకేతిక పరమైన లోపం కారణంతో సంబంధిత అధికారులు సైతం హై,లో ఓల్టేజీ నియంత్రణ విషయంలో పకడ్బందీ చర్యలు ఇప్పటి వరకు తీసుకోలేకపోయారు. అయితే ఎట్టకేలకు ఎన్‌పీడీసీఎల్ సంస్థ ఈ హై,లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి వినూత్న మార్గం తెరపైకి తెచ్చింది. ఇందులో భాగంగానే సబ్ స్టేషన్‌లకు, ట్రాన్స్‌ఫార్మర్‌లకు, విద్యుత్‌లైన్‌లకు కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నారు. దీని కారణంగా హై, లోఓల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లయ్యిందని అంటున్నారు. కాగా ఈ హై, లో ఓల్టేజీ కారణంగా గృహ వినియోగదారులు సైతం తీవ్రంగా నష్టపోతున్నారు. టీవీలు, ఫ్రిజ్‌లతో పాటు ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్న సంఘటనలు అనేకంగా ఉంటున్నాయి. ప్రస్తుతం సబ్ స్టేషన్‌ల వారీగా కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్న కారణంగా గృహ వినియోగదారులకు సైతం ఉపశమనం లభించబోతోందని సంబంధిత అధికార వర్గాలు పేర్కొంటున్నారు.

సమస్యకు పరిష్కారం

కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటుతో హై,లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. నిర్మల్ సర్కిల్ పరిధిలో 13 సబ్ స్టేషన్‌లకు వీటిని ఏర్పాటు చేశాం. మరో ఐదు కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకోబోతున్నాం. వ్యవసాయ మోటార్లు కాలిపోకుండా కెపాసిటర్ బ్యాంకులు తోడ్పడతాయి.

- బి. శ్రీనివాస్,ఎస్‌ఈ, ఎన్‌పీడీసీఎల్, నిర్మల్

డీజీపీని కలిసిన జిల్లా నాయకులు



డీజీపీని సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, జూలై 26 : జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం డీజీపీ జితేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో నిర్మల్ ఏఎస్పీగా జితేందర్ రెడ్డి పని చేసిన సందర్భంలో వారితో పరిచయముంది. ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ లోలం శ్యామసుందర్, నిర్మల్ నియోజకవర్గ సమన్వయకర్త కే. రాంకిషన్ రెడ్డి డీజీపీని కలిసి సన్మానించారు.

..ముథోల్ ఎమ్మెల్యే రాంరావ్ పాటిల్ భేటీ



డీజీపీకి పుష్పగుచ్ఛాన్ని అందచేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రాంరావ్ పాటిల్

భైంసా, జూలై 26 : రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (డీజీపీ) డా. జితేందర్‌తో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా బేటి అయ్యారు. మధ్యాహ్నం వేళలో హైదరాబాద్‌లోని పోలీసు బాస్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ఇటీవలనే డీజీపీగా బాధ్యతలు చేపట్టిన డా.జితేందర్‌కు పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భైంసా డివిజన్ పరిధిలోని శాంతి భద్రతల విషయంలో వారిద్దరి మధ్య చర్చలు జరిగినట్లుగా సమాచారం.

బోనాలు సమర్పించిన ఆరెకటిక సంఘం



బోనంతో ఊరేగింపుగా మహిళలు

నిర్మల్ కల్చరల్, జూలై 26 : ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు ఆషాఢ బోనాలు సమర్పించారు. సోమవార్‌పేట్ నుండి ఊరేగింపుగా చందా మహాకాళి అమ్మవారి ఆలయానికి బోనాలతో వెళ్లి బోనం సమర్పించారు. సిరికొండ రమేష్, రాజ్, గణేష్, ఆకుల రామకృష్ణ, తదితర సభ్యులు వెంట వెళ్లారు.

పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

ముథోల్, జూలై 26 : మండలంలోని బోరిగాం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌రావు బదిలీ కావడంతో శుక్రవారం మాజీ సర్పంచ్ అమృత మురళి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఐదు సంవత్సరాలు కార్యదర్శిగా పనిచేసి ప్రజలు మన్ననలు పొందటం అభినందనీయమని వారు అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి పద్మజను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్, పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ కల్చరల్, జూలై 26 : జిల్లాకేంద్రంలోని వెన్నెల డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల పోస్టర్‌ను మున్సిపల్ ఛైర్మన్ ఈశ్వర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ నెల 29న టీఎన్జీవో కార్యాలయంలో ఉదయం 9 నుంచి రాష్ట్రస్థాయి సాంస్కృతిక, నృత్య కళోత్సవ సంబురాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాకారులు ఈ అవకాశాలు ఉపయోగించుకోవాలని కోరారు. డాన్స్ అకాడమీ డైరెక్టర్ ధనరాజ్, కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్, యూ. కృష్ణంరాజు, మహాలక్ష్మి ఆలయ ఛైర్మన్ కే. గంగాధర్, కొండ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చే పనులను పరిశీలించిన చైర్మన్

నిర్మల్ కల్చరల్, జూలై 26 : వర్షాల కారణంగా ఈద్గాం ప్రాంతంలో రోడ్లపై పడిన గుంతలు పూడ్చే పనులను మున్సిపల్ ఛైర్మన్ ఈశ్వర్ శుక్రవారం పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయం వైపు వచ్చే మార్గంలో గుంతలను పూడ్చే పనులు నిర్వహిస్తున్నారు. పలు కాలనీల్లో పర్యటించి మురికి కాలువలు పరిశీలించారు. అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ, నాళాలలో చెత్త, నీరు తొలగించాలన్నారు. కమిషనర్ రాజు, డీఈ సంతోష్ జాదవ్, తదితరులు వెంట ఉన్నారు.

మున్సిపల్ ఛైర్మన్‌కు ఆహ్వానం అందజేత

నిర్మల్ కల్చరల్, జూలై 26 : బంగల్‌పేట్‌ని మహాలక్ష్మి అమ్మవారికి సమర్పించే బోనాల ఉత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ ఛైర్మన్ ఈశ్వర్‌కు శుక్రవారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆదివారం ఆషాఢ బోనం ఉంటుందని తెలిపారు. ఆలయ ఛైర్మన్ కే. గంగాధర్, కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, కోఆప్షన్ సభ్యుడు చిలుక గోవర్ధన్, పెండం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

దేవుని చెరువు నీటిని విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు



దేవుని చెరువు నుండి నీటిని విడుదల చేస్తున్న ఇరిగేషన్ సిబ్బంది దృశ్యం

నర్సాపూర్(జి), జూలై 26 : మండలంలోని దేవుని చెరువు తూము నుండి శుక్రవారం ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ మాట్లాడుతూ మండల రైతుల విజ్ఞప్తి మేరకు ఊర చెరువు, బసంత చెరువు కట్ట దిగువ ప్రాంతం రైతులు వరినాట్లు వేసుకోవడానికి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అప్పాలరాజ గంగూబాయి, గఫూర్, మక్కల సాయన్న,రాజు అన్వర్ ఇరిగేషన్ సిబ్బంది లస్కర్ స్వామి, సాయన్నలు పాల్గొన్నారు.

తిరుపెల్లి పాఠశాలను సందర్శించిన ఎంఈవో

లక్ష్మణచాంద, జూలై 26 : ఎంఈవో మధుసూదన్ శుక్రవారం మండలంలోని తిరుపెల్లి పాఠశాలను సందర్శించారు. పాఠశాల తరగతి గది పైకప్పు పెచ్చులు ఊడి పడటంతో చదువులకు అంతరాయం కలిగిన విషయాన్ని తెలుసుకున్న ఆయన పరిస్థితిని పరిశీలించారు. పైకప్పు పై నీటి క్యూరింగ్ కోసం వేసిన మటి కట్టలు అలాగే ఉన్న కారణంగా నీరు నిలిచి ఉరుస్తుందని (లీకేజీ) తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా వాటిని తొలగించటానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

నిర్మల్ అర్బన్, జూలై 26 : అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమం, వైద్య, ఆరోగ్యశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని ఆదేశించారు. రక్తహీనత నియంత్రణకు ప్రతి చిన్నారికి, గర్భిణీకి బాలామృతం, పోషకాహారం అందించాలని సూచించారు. ప్రతి చిన్నారిని అంగన్‌వాడీల్లో చేర్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తప్పనిసరిగా డైట్ చార్టులను ఉంచడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా పెయింటింగ్స్, బొమ్మలు, ఇతర ఆట వస్తువలను అందుబాటులో ఉంచాలన్నారు. సూపర్‌వైజర్లు నిరంతరం అంగన్‌వాడీలను తనిఖీ చేస్తూ చిన్నారుల హాజరు, మెనూ వివరాలను సంబంధిత రిపోర్టులను పంపించాలన్నారు. ప్రతి కేంద్రంలో కిచెన్‌గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి నివేదికలను అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి నాగమణి, డీఎంహెచ్‌వో డా. ధనరాజ్, సీడీపీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు డయల్ 100పై అవగాహన కల్పించండి : ఎస్పీ

నిర్మల్ కల్చరల్, జూలై 29 : జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్‌ల పరిధిలోని ప్రజలకు అధికారులు డయల్ 100 సర్వీస్‌పై అవగాహన కల్పించాలని ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు. శుక్రవారం డీజీపీ జితేందర్ ఎస్పీలతో నిర్వహించిన సమీక్షా సమావేశ వివరాలు వారికి వివరించారు. 100 నెంబర్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే దీన్ని ప్రజలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో 100 నెంబర్‌కు కాల్ చేస్తే తక్షణం సహాయం అందించేందుకు కుదురు తుందన్నారు. జిల్లాలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామన్నారు. వాటి ని పరిశీలించి ఆయా స్టేషన్లకు ఫోన్‌చేసి బ్లూ కోల్ట్, పెట్రోకార్ టీం పంపించి సమస్య పరిష్కరిస్తామన్నారు. మద్యం సేవించి 100 నెంబర్‌కు కాల్ చేసే వారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. డీఎస్పీ గంగారెడ్డి, సీఐలు ప్రవీణ్‌కుమార్ తదితర కంట్రోల్ రూమ్, ఐటీ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎల్‌పీవో సుదర్శన్



కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న దృశ్యం

భైంసా రూరల్, జూలై 26 : మండలంలోని వానల్‌పాడ్ గ్రామాన్ని డీఎల్‌పీవో సుదర్శన్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డెంగ్యూ, మలేరియా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన ఇంటి పరిసరాల చుట్టూ వాతావరణంలో నీరు నిల్వకుండా, కుండీలలో, కొబ్బరి బోండాలలో నీరు నిల్వకుండా, దోమలు రాకుండా జాలీలు, మస్కిటో రిపెల్లెంట్ వాడాలని తెలిపారు. దోమలను నివారించండి. దోమకాటు నుండి రక్షించుకోండి. ప్రతి ఒక్కరూ శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మోజాం హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, అంగన్‌వాడీ టీచర్స్, ఆశావర్కర్స్, మాజీ సర్పంచ్ రాజన్న, మాజీ ఎంపీపీ కల్పన గణేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వల్పంగా పెరిగిన గడ్డెన్నవాగు ప్రాజెక్టు నీటి మట్టం

భైంసా, జూలై 26 : ఎగువనున్న మహారాష్ట్రలోని బోకర్ ప్రాంతాల్లో కురుస్తున్న ఒక మాదిరి వర్షాలతో గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి నామమాత్రంగా వరద నీటి చేరిక కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రాజెక్టు నీటి మట్టం స్వల్పంగా పెరుగుతోంది. శుక్రవారం ప్రాజెక్టులోకి 335 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ఈ క్రమంలో . బుధవారం ప్రాజెక్టు నీటి మట్టం 355.9 మీటర్లు, 0.733 టీఎంసీల నీటి నిల్వలు ఉండగా శుక్రవారం నాటికి ప్రాజెక్టు నీటి మట్టం 0.2 మీటర్లు పెరిగింది. దీంతో ప్రాజెక్టు నీటి మట్టం 356.1 మీటర్లకు పెరుగగా నీటి నిల్వలు 0.791 టీఎంసీలకు చేరుకున్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి 0.115 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 358.7 మీటర్లు ఉండగా నీటి నిల్వల సామర్థ్యం 1.852 టీఎంసీలుగా ఉంది. ఇక ప్రాజెక్టు కింద సాగు భూమి 13,950 ఎకరాల ఆయకట్టు ఉంది.



గడ్డెన్నవాగు ప్రాజెక్టులోని నీటి నిల్వలు

సంక్షిప్త సమాచారం

క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలు



స్వర్ణవాగులో వరద నీటి ప్రవాహదృశ్యం

నిర్మల్, జూలై 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గత వారం రోజుల నుంచి క్రమం తప్పకుండా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో శుక్రవారం నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జిల్లా సగటు వర్షపాతం 10.4 మిల్లీమీటర్లు కాగా, దిలావర్‌పూర్ మండలంలో 16.4 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. అలాగే జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయిన కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 7.63 టీఎంసీలు కాగా 5.815 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి 3,880 క్యూసెక్కుల వరదనీరు రాగా ఒక వరద గేటు ఎత్తి దిగువన ఉన్న గోదావరిలోకి 4,646 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు.

నేషనల్ అచీవ్మెంట్ సర్వేపై శిక్షణ

నిర్మల్ కల్చరల్, జూలై 26 : నేషనల్ అచీవ్మెంట్ సర్వేపై శుక్రవారం మండల స్థాయి రిసోర్స్ పర్సన్లకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. డీఈవో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... సర్వే ఫలితాల్లో రాష్ట్ర స్థానం మెరుగుపరుచుకునేందుకు శిక్షణ దోహదపడుతుందన్నారు. అభ్యాసన ఫలితాలు సాధించి తరగతి బోధన పద్ధతులపై ఆధారపడుతుందన్నారు. ఏసీజీ పద్మ, ఎంఈవో శంకర్, ఏఎంవో నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను శాశ్వత భవనాలు నిర్మించాలి

నిర్మల్ కల్చరల్, జూలై 26 : బీసీ గురుకులకు శాశ్వత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఒక్కో గురుకులానికి 5 ఎకరాల స్థలం, 25 కోట్లతో శాశ్వత భవనాలు నిర్మించి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు చర్య తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

దిలావర్‌పూర్, జూలై 26 : మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ఈ నెల 22న కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన ఓల్లెపు రాజు చికిత్స పొందుతూ మృతి చెందాడు. సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామానికి చెందిన నానమ్మ ఓల్లెపు సాయవ్వ, మనవడు ఓల్లెపు రాజు(22)లు ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వెళ్తుండగా దిలావర్‌పూర్ సమీపంలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సాయవ్వ, రాజు గాయపడగా అదే రోజు సాయవ్వ చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. రాజును మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ రాజు ప్రాణాలు వదిలాడు. కాగా ఐదు రోజుల్లోనే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో స్వర్ణ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.